REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 1-9-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 35

## హైదరాబాదు లేఖ

### ★ ఆంధ్ర కాంగ్రెస్‌లోని గయోపాఖ్యానం- సంజీవరెడ్డి-అల్లూరి మధ్య సుహృద్భావం
### ★ మంత్రిత్వం పోకపోయినా శాఖలమార్పు తప్పదు
### ★ తెలంగాణా సంఘ విచారణ గూడా జరుగకపోదు

ఆంధ్ర కాంగ్రెసు రంగంలో దశాబ్దం పైగా "బావ - మరదుల"గా వ్యవహరించబడిన అల్లూరి-ఇల్లూరి (శ్రీ సంజీవరెడ్డి గ్రామం ఇల్లూరు) మధ్య రెండు సంవత్సరాలక్రితం ఆరంభమైన "గయోపాఖ్యాన నాటకం" సుఖాంతం కానున్నదనే శుభవార్త హైదరాబాదు రాజకీయవర్గాలలో వినవస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపదవి అలంకరించబోవటంతో ముఖ్యమంత్రిత్వం విషయంలో ఆ బావా మరదులిరువురూ ఘర్షణపడి, ఇరువురూ నష్టపోయారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రి పదవిలో చూచి మురిసిపోదామనుకున్న శ్రీ సంజీవరెడ్డికి సైంధవుడులాగా సంజీవయ్య అడ్డుపడి, బావా మరదుల పోరును సద్వినియోగం చేసుకోగల్గారు. రెండు సంవత్సరాలు హరిజనుని నాయకత్వమున రాష్ట్రపాలన జరిగింది. కాని అది ఆ బావా మరదు లిరువురిలో యెవ్వరికీ సంతృప్తిని, సంతోషాన్ని కల్గించలేదు. ఇద్దరూ, తమతమ కారణాలవల్ల అసంతృప్తులైనమాటమాత్రం వాస్తవం.

అందువల్లనే, ఎన్నికలు ఆసన్నమౌతున్న యీ తరుణంలో, బావ మరదులిరువురూ మళ్లీ దగ్గరకు రాబోతున్నారనే వదంతి బయలుదేరింది.

దీనికి రెండు నెలలక్రితమే, సంజీవరెడ్డిగారి అస్తాదశదిన ఆంధ్ర పర్యటనలోనే పునాది పడిందనీ, క్రమంగా ఆ బీజం పటిష్టమౌతున్నదనీ తోస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డిగారు యెంతప్రయత్నించి, పైనుంచి తాను యెంత మద్దతునిచ్చినా, పార్టీలోను, కాంగ్రెసు సంస్థలోనూ బలంవుండికూడా, ప్రభుత్వాన్ని కారుమారు చేయలేకపోయిన బ్రహ్మానందరెడ్డిగారితో 'పౌరవ' లేదనే తలంచారు. ఆ ప్రత్యామ్నాయంగా ఏ. సి. ని నిలబెట్టటం తలపెట్టినా సాహసించలేరు. పి. సి. సి. రాదా చేతికి నాయకత్వం ఇవ్వటం అభిలషణీయమూ గాదాయె. ఉభయతంగా వాస్తవికాలన్నింటినీ పరిశీలించిన మీదటనే, సంజీవరెడ్డిగారు అల్లూరిపై "చల్లనిచూపు" ప్రసరింపజేయ దలచినట్లున్నది.

ఇటీవల ఢిల్లీలో యువకులకి కావలసిన మిత్రులైనవారితో చల్లగా తన మనోగతభావమును సంజీవరెడ్డిగారు వెల్లడించారనీ, ఆనోట ఆనోట అది హైదరాబాద్ దాకా దిగివచ్చింది.

గత శనివారం, అల్లూరి కుమార్తె వివాహానికి, పెండ్లికాడు రాలేకపోయినా, మర్నాడు ఢిల్లీనుంచి తనిగట్టుకొని సంజీవరెడ్డిగారు యిక్కడకు వచ్చినపుడు రాష్ట్ర రాజకీయ వ్యవహారాలలో క్రొత్త సంచలనం బయలుదేరింది.

బావా మరదులిరువురికి కావలసినవారు, "గయోపాఖ్యానము"ను సుఖాంతం చేయుటానికి చాలామట్టుకు సఫలప్రయత్నం చేశారనే తోస్తుంది.

అయితే యీ సామరస్యం చివరంట ఉంటుందా? ఉండనిస్తారా అనుచరులు? అనేది ప్రశ్న. అల్లూరి ముఖ్యమంత్రి కావడాన్ని యిప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్య పైపైకి హర్షించినా, లోలోన వ్యతిరేకించుచునే వుంటారని కొందరు కథలల్లుతున్నారు. మరికొందరు ఏ. సి., తిమ్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి త్రయం సంజీవరెడ్డి మనసు మార్చకుండా వుండగలరా అంటారు.

ఈ పరిస్థితులలో, యీ బ్యాక్‌గ్రౌండ్‌తో సెప్టెంబర్ 12 తేది రాష్ట్ర ఎన్నికల సంఘ సమావేశం జరుగబోతున్నది. ఆ సమావేశములో ఎవరు, యెవరిని నమ్మిస్తారో, ఎవరు యెవరిని వంచిస్తారో చూద్దాం!

#### మంత్రి లక్ష్మణ శాఖల మార్పు

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణకు మంత్రిత్వం పోకపోయినా, పోర్టుఫోలియోల మార్పుమాత్రం తప్పేట్లులేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాశారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ సర్వంరాజా పట్టుబడుతున్నారు. మంత్రివర్గ సహచరులందరూ సలహా యిస్తున్నారు. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇవన్నీ లక్ష్మణ శాఖలను ముఖ్యమంత్రి ఏమి ...

—తరువాయి 6-వ పేజీలో.



గత 27తేది నెల్లూరులో శ్రీమతి పొణకా కనకమ్మగారిచే ఘనసన్మానం పొందిన గాయక శిఖామణి, విజయవాడ రేడియో భక్తిరంజని సంగీత కార్యక్రమ నిర్వాహకుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ. శ్రీ మురళీకృష్ణను శ్రీ పొణకా పిచ్చిరెడ్డి పట్టుదుకూలాలంతో సత్కరించడాన్ని చిత్రంలో చూడవచ్చు.

## "సప్తస్వరాల సరైన స్థానాలేమిటో సాధనజేసే సీనియర్ విద్యార్థిని"

★

### సంగీత కళానిధి శ్రీ బాలమురళీకృష్ణ భాషణము: నెల్లూరులో శ్రీమతి పొణకా కనకమ్మ సన్మానం

ప్రఖ్యాత గాయక శిఖామణి, విజయవాడ సంగీతకళాశాల కులపతి, విజయవాడ రేడియో భక్తిరంజని కార్యక్రమ నిర్వాహకుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారికి శ్రీమతి పొణకా కనకమ్మ గత 27 తేది సాయంకాలం శ్రీ కస్తూరిదేవి బాలికా విద్యాలయంలో జరిగినసభలో ఘనసన్మానం జరిపారు. సంగీత విద్వాంసులు, గాయకులు, రసజ్ఞులైన శ్రోతలతో సన్మాన సభామందిరం క్రిక్కిరిసింది.

సాహిత్య కళాభిమాని, మునిసిపల్ కమీషనర్ శ్రీ మనుబోలు వెంకట కృష్ణారెడ్డి మురళీకృష్ణను పరిచయంచేశారు. 'మందాకిని' అధిపతి శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి మురళీకృష్ణ ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ, వారు నిజంగా 'సంగీతకళానిధి'యే నన్నారు. కనకమ్మగారిపక్షంగా శ్రీ పొణకా పిచ్చిరెడ్డిగారు మురళీకృష్ణ కంఠాన్ని కట్టు దుకూలంతో అలంకరించి చందనపుష్ప ఫల సహితంగా నూత్నవస్త్రాలతో సత్కరించారు.

మురళీకృష్ణ ముచ్చటగా మూడుమాటలలో సన్మానానికి కృతజ్ఞత తెల్లడిస్తూ, నాటి సన్మానంలో ఆత్మీయత, ప్రేమాభిమానాలు

—తరువాయి 6-వ పేజీలో.


... నిర్మల ...

## కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాములు | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాములు | 3—00 |
| హొటలు కాఫీపొడి | 400 గ్రాములు | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాములలో దొరకును.

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| ,, "A" బద్ద ,, | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

☞ పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషన్.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఎలక్షన్ సన్నాహాలు

★ ఫిబ్రవరిలో పోలింగ్ - మార్చి మొదట్లో ఫలితాలు
★ నవంబరు ఆఖరులో కాంగ్రెస్ అభ్యర్థులు
★ పశ్చిమబెంగాలు సూచనకు కేంద్రం ఆమోదం
★ డా. జీవరాజ్ అభ్యర్థిత్వానికి గుజరాత్ ఆమోదం
★ కాంగ్రెస్ దరఖాస్తులు : సంజీవరెడ్డి వ్యాఖ్య

## ఫిబ్రవరి 22 - 28 తేదీల మధ్య జనరల్ ఎన్నికలు

గతవారం అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు ఢిల్లీలో సమావేశమై, వచ్చేసంవత్సరం ఫిబ్రవరి 22–28 తేదులమధ్య జనరల్ ఎన్నికలను జరపాలనే ఎలక్షన్ కమిషన్ ప్రతిపాదనను అంగీకరించాయి. అసాధారణ కారణాలుంటేతప్ప యీ నిర్ణయం మారదని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ అన్నారు. హిమాచల ప్రదేశ్‌లోని నాలుగు పార్లమెంటు నియోజక వర్గాలలో, పంజాబులోని కాంగ్రా అసెంబ్లీ నియోజకవర్గంలో, ఫిబ్రవరిలో ఆ ప్రాంతాలు మంచులో కప్పబడివుంటాయి కాబట్టి, ఎన్నికలు ఏప్రిల్ మాసాంతానికి జరుగుతాయనీ; కొన్ని రాష్ట్రాలలో ఒకరోజులోను, మిగతా వాటిలో రెండుమూడురోజులలో పోలింగు జరుగుతుందనీ; ఫిబ్రవరి 28 తేదిన ఎలక్షన్ ఫలితాల ప్రకటన ప్రారంభమై మార్చి 4 వ తేదిలో పూర్తవుతుందనీ, చీఫ్ ఎలక్షన్ కమీషనర్ అన్నారు.

## నవంబరు ఆఖరుకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను నవంబరు ఆఖరుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం స్థిరీకరిస్తుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే విధానమును వివరిస్తూ, ప్రదేశ్ ఎన్నికలసంఘం ఏకగ్రీవంగా సిఫార్సు చేసినప్పటికీ, కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను ఈ. వ. తప్పకుండా అంగీకరించడం సాధ్యంకాదనీ; రాష్ట్ర ఎన్నికల సంఘాలు చేసిన సిఫార్సులపై అధిష్టాన వర్గానికి అప్పీళ్లు రావచ్చు కాబట్టి, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం ప్రతి అభ్యర్థి బాగోగులను చాలా క్షుణ్ణముగా పరిశీలించి అంతిమ నిర్ణయంచేస్తుందనీ; సాధ్యమైనంతవరకు నియోజక వర్గాలలో స్థానిక కాంగ్రెస్ వాదులనే అభ్యర్థులుగా నిర్ణయించడం జరుగుతుందనీ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు.


## బెంగాల్ అభ్యర్థుల నిర్ణయం

ఈవారం కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం సమావేశమై పశ్చిమ బెంగాలులో కిందటి ఎన్నికలలో ప్రతిపక్షాలు గెలుపొందిన నియోజక వర్గాలనుంచి పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను పరిశీలించి, ప. బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సిఫారసు చేసినవిధంగా లోక్‌సభకు 11 మంది, అసెంబ్లీకి 90 మంది అభ్యర్థుల పేర్లను ఆమోదించింది. ఇంకా రెండు పార్లమెంటుస్థానాలకు, రెండు అసెంబ్లీస్థానాలకు అభ్యర్థులను తర్వాత నిర్ణయిస్తారట.

ఓడిపోయిన నియోజక వర్గాలనుంచి అసెంబ్లీకిపోటీచేయడానికి సూచించబడిన అభ్యర్థులలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిని కుమారి అభా మైత్రి ఒకరు. పార్లమెంటుకు సెలక్టుచేయబడిన 11 మందిలో ముగ్గురు ముస్లిములు; అసెంబ్లీస్థానాలలో 8 మందిముస్లిములు, 7 మంది స్త్రీలు కలరు.

గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయిన స్థానాలలో యీసారి ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు పోటీ చేయబోవడం గమనార్హం. ఖరగ్‌పూర్ నియోజకవర్గంనుండి ఒక


—కొరవ 12-వ పేజీలో.



—'శంకర్స్ వీక్లీ' సౌజన్యంతో

## అశోక మెహతాకు సీటుదొరకలేదా?

అఖిలభారత ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతాకు యింత విశాలదేశంలో ఎచ్చటా తగిన నియోజక వర్గం దొరికినట్లులేదు. బొంబయి నగర వాస్తవ్యులైన వీరు ప్రస్తుతం బీహారు రాష్ట్రంనుండి పార్లమెంటు సభ్యులుగా వున్నారు. రేపు ఎన్నికలకువీరికి తగిన నియోజకవర్గానికై అన్వేషణ జరుగుతున్నదని, ఉత్తరప్రదేశ్ ప్రజాసోషలిస్టులు మెహతాకు సీటు చూపించలేక పోయారని ఒకవార్త.




---- నెల్లూరు ----

# ఎలక్షన్ ముచ్చట్లు

* అభ్యర్థుల నిర్ణయంలో రెండవదశ : పరిశీలకులు
* సర్దుబాటుకు స్వతంత్ర-కమ్యూనిస్టుల నిర్ణయం
* పెళ్లకూరు రామచంద్రారెడ్డి అనిశ్చిత స్థితి
* మార్కాపురం స్థానానికి ఒకరికి ముగ్గురు

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించిన రెండవ ఘట్టం ఈ రోజు ప్రారంభమవుతున్నది. ఆయా అభ్యర్థులతోను, వారి ప్రచారకులతోను వ్యక్తిగతంగా తెలుసుకొనే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులైన శ్రీయుతులు ఆర్. రాదమునిరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్యగారలు నెల్లూరు వచ్చేరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విచారణ జరుగుతుంది. ఈ విచారణ ట్రావెలర్స్ బంగళావంటి పబ్లిక్ ప్రదేశంలో జరిగితే బాగుండునని కొందరు దరఖాస్తుదార్ల అభిప్రాయం.

పరిశీలకులముందు కేవలం అభ్యర్థిత్వాలను

—కొరవ 12-వ పేజీలో.


# కేసరి అడుగులకు

అమ్మోనియం ఫాస్ఫేటు అమోఘంగా పనిజేయును

కేరళ ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారైన అమ్మోనియా ఫాస్ఫేటు (అమ్మో ఫాస్) మావద్ద దొరకును. స్టాకు పరిమితంగావున్నది.

**** మరియు మావద్ద ****

ఎముకల పిండి - ఎముకల జవ - సూపర్ ఫాస్ఫేటు


ప్యాడీమిక్స్చర్లు - పొటాష్

అన్నిపైర్ల తెగుళ్లు, చీడపురుగులకు మందులు వాటిని వుపయోగించుటకు స్ప్రేయర్లు - డస్టర్లు దొరకును.

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

స్టోన్‌హవుస్‌పేట (రేబాలవారిసందు) నెల్లూరు.

(ఫోన్ :: 67)




## ● ఫ్రాన్సు - తునీషియాల జగడంగా ఆరంభమై రష్యా-అమెరికా వివాదంగాపరిణమించినబిజెర్టా
## ● కీన్యాటా సాధించదలచిన మూడు ఆశయాలు


బిజెర్టాగొడవ ఫ్రాన్సు - తునీషియాల జగడంగా ఆరంభమై అమెరికా-రష్యా వివాదంగా పరిణమించినది. ఈ ప్రపంచంలో ఎక్కడ ఏమిజరిగినా ఈ లోకోద్ధారకులు ఇట్టించుకోక తప్పదు. నిజమడిగితే కాంగో కల్లోలానికి ఈ మహాత్ములే కారకులు. ఆ సీమలోని నాయకుల పరస్పరవైరాలు, ఎడతెగని తెగ-తగవుల పరిస్థితిని విషమింపజేసిన మాట వాస్తవమే అయినప్పటికీ, భావిచరిత్రకారుడు నిష్పాక్షికంగా పరిశీలిస్తే అసలైన అపరాధులు లోకోద్ధారకులేననేమాట స్పష్టమై పోతుంది.

అసల బెర్లిన్ రంగాన మహోరాహోరి యుద్ధానికి సిద్ధమైనట్లు ఆర్భాటంచేస్తూనే, లోకోద్ధారకులు ఐరాసలో బిజెర్టామీద విరుచుక పడినారు. ఇక వీరి వాదవైఖరిని పరికించండి. రష్యాప్రతినిధి: 'పాశ్చాత్యరాజ్యాల విధానమిదేగదా! తమ యుద్ధసన్నాహంకోసం ఇతరదేశాలలో మిలిటరీ ఆశ్రయాలుంచేద్, ఎదటివారేమైనా తలెత్తితే వారిమీద సైనిక దండయాత్ర సాగించి, వారిని చితకపొడిచేది! ఫ్రెంచి దండు తునీషియా ప్రజపై అత్యాచారం చేయడమేగాక, ఆ సీమకు ప్రక్కనున్న ఆల్జీరియా విమోచనోద్యమాన్ని దెబ్బతీయడానికి తోడ్పడగలదు! ఇంతఘోరమా? తక్షణం ఫ్రెంచిసేనలు తునీషియా వదలివెళ్ళవలెను. క్విట్ తునీషియా! ఇదీ నినాదం. ఐరాస వెంటనే ఫ్రెంచిదండును తునీషియా నుండి తరిమివేయవలెను.' దీనికి అమెరికా ప్రతినిధి జవాబు: 'పాశ్చాత్య రాజ్యాలు, ఫ్రాన్సు ఇతరదేశాలను అణచివుంచినవా, మిత్రమా! సోవియట్ రష్యా ఎంతభూభాగాన్ని తన అధీనంలోకి తీసుకొని అణచిపెట్టిందో, అంతర్జాతీయానికి ఫ్రాన్సు విమోచనమిచ్చింది! నిస్సిగ్గుగా రష్యా యితరులను నిందిస్తున్నది! సోవియట్ సైనికదండు నేటికీ పోలండ్, తూర్పుజర్మనీ, హంగరీ తదితర సీమలలో వుండనేవున్నది. గతయుద్ధం ముగిసి 16 సంవత్సరాలైనా ఇదీ స్థితి! ఇతర దేశాలనుజయించే సైన్యాలేగదా ఇవన్నీ? ఒకప్పుడు సగర్వంగా స్వతంత్రంగావుండి రష్యా దురాక్రమణను ఎదిరించి, రూపుమాసిన దృష్టాంతములు సైతం గలవు. స్వేచ్ఛను, స్వయం నిర్ణయాన్ని నిర్మూలించిన సోవియట్ రష్యా ప్రతినిధుల ఆర్భాటం, వికటాట్టహాసం గమనించండి!'

ఇంతకూ బిజెర్టా విషయమై అమెరికా వైఖరి ఏమిటిదీ? ఐరాసలో అమెరికా ప్రతినిధిగావున్న అడ్లాయ్ స్టీవెన్సన్ ఇట్లనెను: "మహాబాధననుభవించిన తునీషియా సీమ ప్రజల కష్టనష్టాలు అమెరికాను కలవరపరచినవి. ఆ ప్రజలపట్ల అత్యంత సానుభూతిని అమెరికా ప్రకటించింది. కాలనీల విమోచన సంక్షోభం ఇటీవల జరుగుతూవుండే చరిత్రను గమనించక, ఏది మాట్లాడినా చెల్లుతుందనే ధోరణిలో రష్యా ప్రతినిధులు ఇష్టంవచ్చినట్లు వాగుతున్నారు. దానిని మేము లెక్క చేయము. మా తాపత్రయం ఒకటే: ఉత్తరాఫ్రికాలో ఈ ప్రమాదకరమైన పోరాటం అంతం గావలెను; తునీషియా-ఫ్రాన్సు రాజ్యాలు పునః మైత్రితో మెలగవలెను."

అమెరికా ఎందుకని ఫ్రాన్సు యెడ

—తరవ 11-వ పేజీలో.




పూనా సమీపంలోని పింప్రిలో 1956 లో నెలకొల్పబడిన హిందుస్థాన్ యాంటీ బయాటిక్ కంపెనీ దినదినాభివృద్ధినందుతూ దేశానికి సరిపోయే పెన్సిలిన్‌ను వుత్పత్తి జేస్తున్నది. 1960-61 సంవత్సరపు మొదటి తొమ్మిది మాసాలలో రూ 2,43,56,000 ల పెన్సిలిన్ అమ్మకమైంది. ఆ ఏడు 3 కోట్ల 15 లక్షల రూపాయల పెన్సిలిన్ అమ్మనుద్దేశించారు.




శేరుకు ఎన్ని గ్రాములు?

మెట్రిక్ తూనికలు వాడకంలోనికి వచ్చాయి. మెట్రిక్ యూనిట్లలో ధరలు చెబుతున్నారు. అయినా బేరసారాలలో ధరలు కట్టడం కొంచెం ఇబ్బందిగానే వుంది.

ఎందువల్ల?

మెట్రిక్ పద్ధతిని అనుసరించకపోవడమే కారణం. పాత తూనికలలోగాని లేదా పాత తూనికలనుబట్టి మెట్రిక్ కొలతలను గట్టిగాని వస్తువుల ధరలను అడుగుతూ వుండడమే దీనికి కారణం.

ఒక శేరుకు 930 గ్రాములు
ఒక పౌనుకు 454 గ్రాములు

సక్రమంగా ధరలను అడగాలంటే ఇలా అడగాలి

1 కిలోగ్రాము (1,000 గ్రాములు)
500 గ్రాములు

ఈ తూనికల ప్రకారం ధరలు అడిగితే తేలికగా బేరాలు జరిగిపోగలవు.

మీకు కావలసిన వస్తువుల ధరలను

పూర్ణమైన మెట్రిక్ యూనిట్లలో అడగండి

అది మీకు సహాయకారి
వ్యాపారికి సహాయకారి

భారత ప్రభుత్వం జారీచేసిన ప్రకటన DA 61/265


# ఒకదేశంలో ఒకప్రజకు ఒక పార్టీ ఇవ్వగల అంశాలుగాదు!

**1980 నాటిమాట - 2**

ooo పరిశీలకుడు ooo

వ్యక్తిగత ఆస్తిని పూర్తిగా రద్దుచేసి, పైసాకో నిమిత్తం లేకుండాచేసేస్థితిని సైతం తేవలెనని క్రూశ్చేవ్ సంకల్పించెనట. పాయిఖానాలను (మరుగుదొడ్లను) బంగారంతో నిర్మించెదమని రష్యా విప్లవబ్రహ్మ లెనిన్ అనలేదా? ఇందులో అసాధ్యం, అసంభవం కాగలదేదీ లేదు. కాకుంటే రష్యానియంత రూపొందించినగడువులో ఇవన్నీ కాగలవా అన్నది సంశయం.

ఈసందర్భంలో ఒక్కమాటనుమనం జ్ఞప్తి యందుంచుకోవలెను. ప్రపంచమంతటా ప్రజానీకపుసమ్మతిమీద కమ్యూనిజం లేకసర్వోదయం లేక మరోకటి తత్తుల్యమైనది జయించి సర్వతోముఖమైన విప్లవాన్ని తేగల్గినగాదు ఇవి ఊహించదగిన విషయాలు గాని, ఒక్కదేశంలో ఒక్కప్రజకు ఒక్కపార్టీ మూర్ఖపట్టుగా మూటకట్టి ఇచ్చిపోగల అంశములు గావివి.

లెనిన్ సహచరుడైన ట్రాట్స్కీ ప్రపంచ విప్లవం రానంతవరకు నిద్రించరాదని, అదే రష్యా విప్లవాన్ని, దాని కర్యవసానాన్ని శాశ్వతంగా రక్షించగలదని వాదించెను. అందులో సత్యమున్నప్పటికీ ఏకచ్ఛత్రాధిపతిగా ఎదిగిన రష్యాను పాలించదలచిన స్టాలిన్ ఆ వాదాన్ని ఖండించి, అయనను దేశాంతరగతుని జేసెను (తదుపరి ఒక ఎర్రటి మార్క్సిస్టు చేత ట్రాట్స్కీ మెక్సికో సీమలో వధించబడెను). ప్రపంచవిప్లవం రాకుంటే రష్యాలో సోషలిజం మైకరాలేదని ట్రాట్స్కీ వాదిస్తున్నాడని ఆరోపించి, ప్రపంచవిప్లవానికి స్వస్తిచెప్పి, ఏకదేశ సోషలిజం వృద్ధికి రానేవస్తుందని ప్రతివాదంచేసి స్టాలిన్ తన దారిన రష్యాను నడిపించెను. దాని ఫలితములు: 1. ప్రపంచ కమ్యూనిస్టు విప్లవం స్థానే ప్రపంచ కమ్యూనిస్టుగడబిడ వచ్చింది. 2. కమ్యూనిజంస్థాపకాచార్యులు ఏ సీమలో ప్రథమంలో కమ్యూనిస్టు విప్లవం వస్తుందని ఆశించారో, ఆసీమలో కమ్యూనిజంయొక్క 'గర్భ' కల్పనపుట్టుకోనివల్లాయను. ఆ కరువు దుర్భాగ్యనిబంధం, విధానం, విచారాలలో, ప్రచారంలో పూర్తిగా కుక్కబంధీచేసిన పద్ధతిని అనుసరించారు! 3. దాని మూలాన ద్వితీయప్రపంచ సంగ్రామం ఉద్భవించింది.

నాడు ట్రాట్స్కీ-స్టాలినుల మధ్య వాదాలకు దిగక సామరస్యాన్ని అవలంభించివుంటే, ఇంతచేటు గాకపోను! ఏకదేశంలో

—తరవ 11-వ పేజీలో.

# ఇతర జిల్లాలు

## పెరిగిపోయిన పొగాకు నిల్వ

### ఎగుమతి సౌకర్యం కల్గించవలసిందిగా గుంటూరులో భారత వ్యవసాయమంత్రికి విజ్ఞప్తి

నెయ్యి, నూనె వగైరా వస్తువుల ప్రమాణాలను నిర్ణయించి, వాటి నాణ్యతను కాపాడేందుకు ఉపయోగపడే ప్రాంతీయ పరిశోధనా కేంద్రానికి, గుంటూరులో, కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్ రావు దేశ్ ముఖ్ గత 26 తేది ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ మోతల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ పరిశోధనా కేంద్రాన్ని గుంటూరులో నెలకొల్పవలసినదిగా కేంద్ర వ్యవసాయ శాఖను ప్లానింగ్ కమిషన్ ఆదేశించింది. ఇది, దక్షిణాదిలోని ఆంధ్ర, మద్రాసు, కేరళ రాష్ట్రాలకు సంబంధించినది. ఆంధ్ర దేశం నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏటా 2 లక్షల మణుగుల నెయ్యి ఎగుమతి అవుతున్నది. ఇందులో అధికభాగం కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసులకు పోతున్నది.

అగ్ మార్క్ ఎంపోరియంనకు కూడా శ్రీ పంజాబ్ రావు దేశ్ ముఖ్ ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర వ్యవసాయశాఖకు చెందిన శ్రీ ఎస్.

—కొరవ 8-వ పేజీలో.

## 'మైకా ప్రిన్స్' శ్రీ వెంకట సుబ్బయ్యానాయుడు

### ఆచార్యరంగా జోహారులు

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడు మరణానికి సంతాపాన్ని వెలిబుస్తూ, ఆచార్యరంగా, వారిని 'మైకా ప్రిన్స్' గా పేర్కొన్నారు.

శ్రీనాయుడుగారి వదాన్యత మానికొండ, సైదాపురం హద్దుల నధిగమించి రాష్ట్రవ్యాపితం గావడమేగాక, రాష్ట్రసరిహద్దులనుగూడా దాటిందని, నాయుడుగారి అకాలమరణంవల్ల సమర్థుడు, దూరదృష్టిగల ఒక పారిశ్రామిక వేత్తను, గొప్పదానశీలుని దేశంగోల్పోయిందని శ్రీ రంగాగారన్నారు. చిరకాల మిత్రుడుగా ప్రజాసేవారంగంలో చేదోడు వాదోడుగా వుండిన శ్రీ నాయుడుగారి మరణం తనకు కలిగిన వ్యక్తిగత నష్టంగా రంగాజీ పేర్కొన్నారు.



కోవూరులో స్వాతంత్ర్య దినోత్సవం మున్నెన్నడు జరగనంత వైభవంగా జరిగింది. వెయ్యిమంది పేదలకు అన్నదానంగూడా జరిగింది. తాసిల్దారు శ్రీ టి. మునిరత్నం, డిప్యూటీతాసిల్దారు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, గ్రామాధికారులు శ్రీ బుర్లా సుందరరామరెడ్డి, శ్రీ రంగరావుగారలను చిత్రంలో చూడవచ్చును.

## స్వతంత్రభారత్ వర్థిల్లాలె!

### —పల్లెలలో పదునాల్గవ వార్షికోత్సవం

#### నెల్లూరు

భారత స్వాతంత్ర్య 14వ వార్షికోత్సవ సభ తిక్కరాజావారి సత్రంవద్ద, శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారి అధ్యక్షతన, ఇంద్రగంటి, నవులూరి సుబ్రహ్మణ్యద్వయ ఉపన్యాస ప్రబోధాలతో జయావహంగా జరిగినట్లు 'నగరజ్యోతి' వార్త.

భారత స్వాతంత్ర్య పదునాల్గవ వార్షికోత్సవం ఆగష్టు 15 తేది ఈ క్రింది గ్రామాలలో గూడా వేడుకగా జరిగింది.

#### వవ్వేరు

పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థిబృందం, గ్రామసేవిక ప్రభాతభేరి, ఉత్సవ కార్యక్రమాలు నిర్వర్తించారు. శ్రీ పాలిచర్ల రాఘవరెడ్డి అధ్యక్షతనసభ జరిగింది. —బి. వెంకటకృష్ణారెడ్డి.

#### పల్లాప్రోలు

ప్రాథమిక పాఠశాలలో పతాక వందనం జరిగింది. శ్రీ ఉచ్చూరు రమణారెడ్డి అధ్యక్షతన జరిగినసభలో విద్యార్థులు కావలూరి వెంకటరణ, పి. యస్. తిరువెంకటాచార్యులు, అల్లాడి రామస్వామి, కోడూరు చంద్రశేఖర్, శర్మ ముద్దుముద్దుగా స్వాతంత్రదినాన్ని గూర్చి ముచ్చటించారు. —కా.స.శా.

#### అల్లీపురం

జూనియర్ బేసిక్ పాఠశాలలో శ్రీ పొన్నాల కోటారెడ్డిగారు జండా నెగుర వేశారు. హెడ్మాష్టరు శ్రీ రామాయణం వెంకటేశ్వరశర్మ ఉపన్యసించారు.

—కడాల సుబ్రహ్మణ్యం.

—కొరవ 10-వ పేజీలో

## పల్లెలు

### * స్వర్గీయ గోగినేని వెంకటసుబ్బయ్యానాయుడు - పెక్కుగ్రామాలలో సానుభూతిసభలు
### * చిన్నచెరుకూరు కేంద్ర ఉపాధ్యాయుల సభ
### * ప్రారంభోత్సవాలు, వీడ్కోళ్లు, విశేషాలు

గతనెల 12 తేది విజయవాడలో దివంగతులైన మైకా భాగ్యశాలి, ఉదార హృదయులు, దానకరులు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారి మరణానికి సానుభూతిసూచకంగా ఈ క్రింది గ్రామాలలో సభలు జరిగాయి. ఈ సభలకు వేలాదిప్రజలు, మైకా కార్మికులు హాజరయ్యారు. పేదలకు అన్నదానంగూడా జరిగింది.

కల్లిమిట్ట:— నాయుడుగారి మరణవార్త మైకా కార్మికులను విషాదంలో ముంచి వేసింది. స్వర్గస్థులైన తమ అధినేత సంస్మరణార్థం సభజరిపి, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందిగా ప్రార్థనలు జరిపారు.

రాగవరామాపురం:— 14 తేది సంతాప సభజరిగింది. లింగసముద్రం పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ పూసా సిద్దయ్య అధ్యక్షత వహించారు. శ్రీ నాయుడుగారి గుణసంపత్తినిగూర్చి, ఔదార్యాన్నిగూర్చి ఉపన్యసించారు. శోకసముద్రంలోవున్న నాయుడుగారి కుటుంబానికి సానుభూతి తెలియజేయబడింది.

సైదాపురం:— శ్రీ షేక్ మహమ్మద్ రసూల్ సాహెబ్ అధ్యక్షతన జరిగినసభలో శ్రీ నాయుడుగారు అమృత హృదయులని, ఉపకారజీవియని, వదాన్యశేఖరులని ప్రశంసోపన్యాసాలు జరిగినవి. నాయుడుగారి ఆత్మకు శాంతిని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతం తెలుపబడింది.

నాయుడుగారి మరణానికి సానుభూతి సూచకంగా సైదాపురంలో 14 తేది హర్తాళ్ జరిగింది. హైస్కూలు మూసివేయబడి నాయుడుగారి ఆత్మకు శాంతిని కోరుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు సభ జరిపారు.

—కొరవ 8-వ పేజీలో.


అజీర్ణం,
ఆకలి లేకపోవడం మున్నగునవి

పిల్లలలో, అందులోనూ ప్రత్యేకించి ఏడాది మొదలు, మూడేళ్లలోపు పిల్లలలో, ఈ చిహ్నాలు కనిపిస్తే అశ్రద్ధ చేయవద్దు. తల్లిపాలు మాన్పి, మరొకటి ప్రారంభించడం, తేలికగా అరగని పదార్థాలు తినిపించడంవల్ల వచ్చే ముందు కూడా లివర్ చెడి, వ్యాధికి దారి తీయవచ్చును.

జమ్మివారి లివర్ క్యూర్ ముఖ్యముగా లివర్ వ్యాధులు రాకుండా కూడా నిరోధించే టానిక్ గా పనిచేస్తుంది. లివర్ మామూలుగా పని చేయడానికి తోడ్పడుతుంది.

మీ బిడ్డ లివర్ పరీక్ష చేయించండి. జమ్మివారి డాక్టర్ మీ సమీపంలో గల పట్టణానికి ప్రతినెలా వస్తారు. ఆయన పర్యటన కార్యక్రమంకోసం వ్రాయండి.



జమ్మివారి
లివర్ క్యూర్
పిల్లల లివర్, ప్లీహ వ్యాధులకు
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

**** బ్రాంచీలు ****
ఓరుగంటివారివీధి - విజయనగరంపేట.
132/1, మహాత్మా గాంధిరోడ్డు - కలకత్తా.
17/283, హిందీవీధి - గాంధినగర్ - ఐకింగ్ హాం పేటపోష్టు - విజయవాడ-2.

# చిత్ర జగత్

మా మద్రాసు సినీవిలేఖరి 'చిత్రశర్మ'

## 'సినారే' వంటి నవభావ కవులరాక సినిమా వ్యవసాయానికే ఏరువాక!

'శి' అంటే కిరణం. సినీలోకానికి నవ కవితా కిరణం వంటి పెంపెసలారగలిగిన సినారే మరింత త్వరగా సినీలోకంలో పైకి వస్తున్నారు. నాగార్జునసాగరం, విశ్వనాథ నాయకుడు, కర్పూరవసంతరాయలు, వెన్నెల వాడ, రామప్ప, మొదలయిన గేయనాటికా కావ్యాలు రచించిన శ్రీ సింగిరెడ్డి నారాయణ రెడ్డి ఎన్. ఎ. టి. వారి 'గులేబకావలి' చిత్రానికి నాన తెనుగు లేపాటలు వ్రాస్తున్నారు. మరో రెండు సాంఘికాలకుకూడా వ్రాస్తున్నారటగానీ, వివరాలింకా బాగా తెలియరాలేదు.

'గులేబకావలి' పాటలలో ఒకచోట "జలకమాడు జవరాలిని చిలిపిగచూసే వెందుకు" అని ప్రేయసి అడుగుతే, "తడిసీ తడియని కొంగున వలపు దాచుకున్నందుకు" అని ప్రియుడు సమాధానం చెబుతాడు.

అటువంటి గడుసుపోకడ శ్రీ సి. నారాయణరెడ్డిది. ఇతనివంటి నవభావకవుల రాక సినిమా వ్యవసాయానికే ఒక ఏరువాక!

### నవనటద్వయం

'చేరూరగానే మహావృక్షం కావడం చెట్లలక్షణం. అలాగే కాలూనగానే కైలాస మంత కావడం ధీమంతుని లక్షణం.' అని పిస్తుంది తెరనాథ్ అయిన హరనాథ్ ను చూస్తే.

నాటి కాకినాడ కాలేజీ చిలిపితనంగానీ, పిఠాపురం రాజాల పోలికలుగానీ, మనసిచ్చి మాట్లాడే మంచితనంగానీ అతను మరువలేదు. చిలిపితనం, చిన్నతనం అతన్ని పూర్తిగా వదలనూ లేదు.

'మాయింటి మహాలక్ష్మి'తో తెరకు పరిచయం అయినాడు. సాంఘికాలకు చక్కగా పనికివస్తాడని కొందరంటే — కాదు పౌరాణికాలకని కొందరంటారు. ఏది ఏమయినా సాంఘికాలలో నమ్మి పౌరాణికాలకూ సరదాగా నటించగలవాడు హరనాథ్. అతని కోరికా అదే.

సుచిత్రా ఆర్టు ప్రొడక్షన్స్‌వారి 'పట్టిందంతా బంగారం'(ప్రస్తుతం ఆగినట్లువార్తలు) చిత్రంలో హీరోగా హరనాథ్ నటిస్తున్నాడు. సారథీవారి 'కలసివుంటే కలదు సుఖం'లో ఒక ముఖ్యపాత్ర ధరిస్తున్నాడు. 'కొడుకులు — కోడళ్లు'లోకూడా ఒక సోదరుడుగా చేయనున్నాడని వినికిడి.

హరనాథ్ లాగునవే తెరపై మంచిభవిష్యత్తుగలవారిలో శోభనబాబు ఒకరు. ధీమాగల విగ్రహం, నిదానం, హుందాగల వ్యక్తి. చక్కని కంఠధ్వని, ఉచ్చారణలో ప్రత్యేకత కలవాడు. 'సమ్మడి' పోలికలుకలవాడు. 'భక్తశబరి' చిత్రంలో 'కరుణకుమారపాత్ర' ధరించి సాత్వికాభినయంలో మంచిపేరు తెచ్చుకున్నాడు. ప్రసాద్ చిత్రం 'కొడుకులు-కోడళ్లు', బి. ఏ. సుబ్బారావు చిత్రం 'భీష్మ'లోను ఇతను నటిస్తున్నాడు. ఏ. వి. యం. చిత్రాలు రెండిటి హరనాథ్ 'బుక్' అయినాడు.

ఇటీవల 'జమీన్‌రైతు' విలేకరితో వీరు ముచ్చటించి పై వివరాలు వెల్లడించారు.

### ప్రౌఢ్యాన క్రియలిజం

మాటిలయిన మనస్సు—ఆ మనస్సుకుతగిన మాట-అందుకోసం ప్రాకులాటగల వ్యక్తి శ్రీ దివవహి భావన్నారాయణ. చిత్రలోకములో ఇతనిపేరు డి. బి. యన్. అమరసందేశం, పెంకిపెళ్లాం, బందరాముడు చిత్రాలు సాహిణీవారికేతో నిర్మించి స్వంతచిత్రంగా 'పెండ్లిపిలుపు' చిత్రం నిర్మించారు. 'కథాబలం లేక, అశక్తకుల్యతవల్ల చిత్రాలు దెబ్బతింటాయి. తారాబలం, మరోబలం మార్చలం ఏటన్నిటికీ కథాబలం మూలం. అది లేకనే ప్రొడ్యూసర్లు దెబ్బతింటున్నారు. ఇది నా అనుభవం' అన్నారు డి. బి. యన్.

కథాబలం సెంటిమెంటు లేనిదే శోభించదంటూ అటువంటి నైతిక ధార్మిక సంఘర్షణ కావాలని, అప్పుడే తీసేచిత్రం దేశానికి ఉపయోగకరం కాగలదని డి. బి. యన్. ప్రకటించారు.

## జమున నాగేశ్వరరావుల సామరస్యం అతి రహస్యంగా కుదిరినట్లు వార్త!

అతిత్వరలో రెండు ప్రముఖ సాంఘిక చిత్రాలలో జమున, నాగేశ్వరరావులు నాయికా నాయకులుగా నటించగలరని, అప్రకటన త్వరలోనే వెలువడగలదని చిత్రసీమలో పెద్దపెట్టున ఊహాగానాలు ప్రారంభమైనాయి. అయితే ఇవి విశ్వసనీయమేననీ వారిద్దరికి ఇద్దరుముగ్గురు ప్రముఖుల సమక్షంలో సామరస్యం కుదిరిందని పలుకుబడిగల ఒక నిర్మాత తెలియజేశారు.

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్‌వారి రాబోయే చిత్రంలోను, ఏ. వి. యం చిత్రంలోను నాగేశ్వరరావు జమునతో నటించగలరని ఒక సినిమానటుడు తెలిపాడు.

ఏది ఏమయినా ఇల్లిరికంతర్వాత చాలాకాలానికి ప్రతిభావంతులైన వీరిద్దరూ ఏకంకావడం వాంఛనీయం, ముదావహం.

ప్రముఖులు నవయువ రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణ డి. బి. యన్. నూతన చిత్రానికి కథాకర్త అని వార్తలు అందాయి. శ్రీ పాలువాయి రామకృష్ణరావు తన రెండవ చిత్రానికి దర్శకుడని బయలుదేరిన వదంతిని డి. బి. యన్. ఖండించారు. రెండో చిత్రంలో ముఖ్యనటుడు ఎన్. టి. రామారావు, రేలంగి, సి. యస్. ఆర్, శకుంతల అనే అందాల నటి నటిస్తారట.

## పారిశ్రామికవేత్త కాబోతున్న నటుడు నాగేశ్వరరావు

ప్రఖ్యాత చలనచిత్ర నటుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు (నూరుచిత్రాలకు పైగా నటించినపిదప) పరిశ్రమలను ప్రారంభించనున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలోని ఏలూరులో పరిశ్రమల్ని స్థాపించేందుకు స్థలం కోసం దరఖాస్తు పెట్టారు. రెండుస్థలాల్లో రెండు పరిశ్రమల్ని—మందుల కర్మాగార మొకటి, నూలు కర్మాగార మొకటి నిర్మించదలచారు శ్రీ నాగేశ్వరరావు. పరిశ్రమల యజమాన్ల వర్గంవారు యీ ప్రఖ్యాత కళాకారుని పారిశ్రామిక రంగంలోనికి స్వాగతం చెప్పారు. —(సఫా)


THE CANARA BANKING CORPORATION Ltd.,

(Estd : 1906) (Regd., Office : UDIPI; S. I.)

Administrative Office : MANGALORE-1.

(A SCHEDULED BANK)

# కార్పొరేషన్ బ్యాంకు

డిపాజిట్లమీద యీ క్రింద పేర్కొనిన వడ్డీరేట్లిచ్చుటకు సంసిద్ధముగావుంది

| టరమ్ డిపాజిట్లు:- | | | ఏడాదికి నూటికి:- |
|---|---|---|---|
| 3 రోజులకు | ఆపైన | 30 రోజులకు | 3½ |
| 31 రోజులకు | ,, | 60 రోజులకు | 3¾ |
| 61 రోజులకు | ,, | 90 రోజులకు | 4 |
| 91 రోజులకు | ,, | 12 నెలలలోగా | 4¼ |
| 12 నెలలకు | ,, | 24 నెలలలోగా | 4½ |
| 24 నెలలకు | ,, | 48 నెలలలోగా | 4¾ |
| 48 నెలలకు | ,, | 60 నెలలలోగా | 5 |
| 5 సంవత్సరాల వజ్రోత్సవ డిపాజిట్లకు: | | | 5¼ |
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు: | | | 3 |

ఇంకా ఇతర వివరాలకు,

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్యాంకి యీ క్రింది బ్రాంచీలను కలసికోండి.

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ *
నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * తాడిపత్రి * చీరాల.

## ది కెనరా బ్యాంకింగు కార్పొరేషన్ లిమిటెడ్

(స్థాపితము : 1906.) (రిజిష్టరు ఆఫీసు : ఉడిపి, సౌత్ఇండియా.)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : మంగళూరు-1.

(షెడ్యూల్డు బ్యాంకు)

